RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ గురువారం 26.03.2026 సంపుటి : 03 సంచిక : 110 పేజీలు : 08 వెల : రూ.5

తెలుగు దినపత్రిక

Karimnagar Thursday 26.03.2026 Volume: 03 Issue 110 Pages 08 Cost 5/

## దేశంలో ఇంధన కొరత లేదు

త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయి

అఖిలపక్ష సమావేశంలో కేంద్రం వెల్లడి

పార్లమెంటులో సమగ్రంగా చర్చించాలి : కాంగ్రెస్



5లో..


# రేవంత్ ఇక కాస్కో

## ○అడుగులకు మడుగులొత్తితేనే పదవులా?

- వేం నరేందర్ రెడ్డి ఎవరు? ఆయన పార్టీకి చేసిన సేవ ఏంటి?
- బతకొచ్చిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సలహాదారు పదవా?
- ఆయన మీకిచ్చిన సలహాలేంటి..రేవంత్ తీరుతోనే పార్టీకి అప్రతిష్ఠ
- ఇక రేవంత్ రెడ్డిపైనే నా పోరాటం..పోరాడితే పోయేదేమి ఉంది?
- 40 యేండ్ల కాంగ్రెస్ అనుబంధానికి జీవన్ రెడ్డి రాంరాం
- ఎంతమందిని తొక్కుతవ్..ఇక చూస్కో...మా తడాఖా చూపిస్తం
- రాహుల్ గాంధీ అడుగుజాడల్లో నడిచేవారిని అణగదొక్కుతవా?
- సీఎం రేవంత్ రెడ్డిపైన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన జీవన్ రెడ్డి

రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఫిరాయింపుదారులతో నింపేశారని, పార్టీని పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పెట్టుబడిదారీవర్గం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పార్టీలో అవమానించి, బాధించి బయటకు పంపిస్తున్న రేవంత్‌రెడ్డిపైనే తన పోరాటం సాగుతుందని స్పష్టంచేశారు. ఎంతమందిని తొక్కుతావో చూస్తానని సీఎంకు సవాల్ విసిరారు. ఏడు పదుల వయసులో కొందరు స్వార్థపరుల వల్ల తాను మరోసారి పోరాటం మొదలు పెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇది జీవితంలో తన ఆఖరి పోరాటమని చెప్పారు.

6లో..



### ఏప్రిల్ 1 నుంచి

## చికెన్ షాపుల బంద్



**హైదరాబాద్:** పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణలో చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ, ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణ యించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాపారం నష్టా ల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. చికెన్ ధరలు పెరిగినా, మధ్య వర్తుల విధానాల వల్ల తాము లాభపడడం లేదని వ్యాపారులు అం టున్నారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీలకు పలుమార్లు తెలియజేసినా, సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పరిష్క రించ కపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధి కంగా చికెన్ షాపులను మూసివేస్తామని హెచ్చ రించారు. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. చికెన్ షాపుల బంద్ వల్ల వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు. ప్రభుత్వం మధ్యవర్తిత్వం వహించి సమస్యను పరి ష్కరించాలని వ్యాపారులు కోరుతున్నారు.

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

**భయపడకండి : మంత్రి ఉత్తమ్**



**హైదరాబాద్:** రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందనే వార్తల నేపథ్యంలో మంత్రి ఉత్తమ్ కు మార్ రెడ్డి ప్రజలకు భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురి కావాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, అవసరానికి సరిపడా నిల్వలు ఉన్నాయని తెలిపారు.రెండు నెలలకు సరిపడా పెట్రోల్, డీజిల్ స్టాక్ రాష్ట్రంలో ఉందని మంత్రి వెల్లడించారు. ప్రభుత్వం సరఫరా వ్యవస్థను పర్యవేక్షిస్తోందని, అవసరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉందని చెప్పారు. సివిల్ సప్లై శాఖ మొత్తం పరిస్థితిని నిశితంగా గమనిస్తోందని తెలిపారు. ప్రజలు రూమర్స్, ఫేక్ న్యూస్‌ను నమ్మవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవడం ప్రమాదకరమని హెచ్చరించారు. ముఖ్యంగా డ్రమ్స్, కంటైనర్లలో పెద్ద ఎత్తున ఇంధనం నిల్వ చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఇక, సివిల్ సప్లై కమిషనర్ స్టీఫెన్ రవీందర్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంధన డిమాండ్ సుమారు 25 శాతం పెరిగిందని తెలిపారు. ప్రస్తుతం రోజుకు సుమారు 1200 ట్యాంకర్ల ద్వారా సరఫరా జరుగుతోందని చెప్పారు. పెట్రోల్ బంక్‌లు అనవసరంగా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అహ్మదాబాద్, సూరత్, నాగపూర్, చెన్నై వంటి నగరాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. అయితే బంక్‌లకు ఎలాంటి క్రెడిట్ సమస్యలు లేవని, సరఫరా వ్యవస్థ సజావుగా కొనసాగుతోందని స్పష్టం చేశారు.

### కవిత కొత్త పార్టీ ప్రకటనకు

## ముహూర్తం ఖరారు

**శ్రీరామనవమి రోజు పార్టీకి సంబంధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశం**



**హైదరాబాద్:** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కొత్త పార్టీ ఏర్పాటుపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈనెల 27న శ్రీరామనవమి రోజు పార్టీకి సంబం ధించిన అధికారిక ప్రకటన చేసే అవకాశముందని సమాచారం. శ్రీరామనవమి రోజు ఉదయం 8 గంటలకు కొత్త పార్టీ ఏర్పాటు తేదీని ప్రకటించే అవకాశం ఉందని తెలం గాణ జాగృతి వర్గాలు చెబుతున్నాయి. ఈ సం దర్భంగా పార్టీకి సంబంధించిన ముఖ్య అంశాలు వెల్లడించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తన మెట్టినిల్లు నుంచి పార్టీ సింబల్, విధివిధానాలు ప్రకటించే అవకాశం ఉందని జాగృతి వర్గాలు పేర్కొంటున్నాయి. అంతేకాకుండా, కవిత తాను పోటీ చేసే నియోజకవర్గాన్ని కూడా ఇదే సందర్భంలో వెల్లడించవచ్చని చర్చ జరుగుతోంది.

## సీఎం రేవంత్ కేరళ పర్యటన రద్దు



**హైదరాబాద్, మార్చి 25 :** సీఎం రేవంత్‌రెడ్డి బుధవారం చేపట్టాల్సిన కేరళ పర్యటన అనివార్య కారణాల వల్ల రద్దయింది. ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కోజికోడ్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున ప్రచారంలో రేవంత్ రెడ్డి పాల్గొనాల్సింది. వాస్తవానికి రాహుల్‌గాంధీ కోజికోడ్‌లో పర్యటించాలి. అయితే సోనియాగాంధీ అస్వస్థతకు గురవడంతో ఆయన రాలేకపోయారు. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ స్థానంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాల్సిందిగా కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రేవంత్‌రెడ్డిని ఆహ్వానించింది. దీంతో ప్రత్యేక విమానంలో వెళ్లి ప్రచారంలో పాల్గొని తిరిగి రావాలని రేవంత్ భావించారు. కానీ, సమయాభావం, ఇతరకారణాల వల్ల పర్యటన రద్దయింది.

## సీట్ల పెంపుతో దక్షిణాదికి నష్టమెలా?

**కాంగ్రెస్‌వి విభజన రాజకీయాలు**

**సీఎం వ్యాఖ్యలపై బండి సంజయ్ విమర్శలు**

**హైదరాబాద్, మార్చి 25 :** అసెంబ్లీ, పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య పెంపుతో దక్షిణాదికి జరిగే నష్టమేంటో సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేయాలని కేం ద్ర మంత్రి బండి సంజయ్ కోరారు. చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేష న్లు అమలు చేస్తే తప్పేంటన్నారు. తెలంగాణలో 50శాతం సీట్లు పెంచొద్దని చెబుతున్నారా? అని ప్రశ్నించారు. 50 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలంటే ద్వేషమని.. అందుకే వారి హయాంలో ఈ రిజర్వేషన్లను అమలు చేయలేదని ఆరోపించారు. ఈ మేరకు ఆయన కార్యాలయం బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. 'ఎన్ని జిమ్మిక్కులు చేసినా కాంగ్రెస్ పాచిక తమిళనాడు, కేరళలో పారడం లేదు. అందుకే దక్షిణాదికి అన్యాయం జరుగుతోందని కొత్త డ్రామా మొదలు పెట్టారు?' అని ధ్వజమెత్తారు. ప్రాంతీయ అసమానతల పేరుతో దేశాన్ని విభజించాలనుకుంటున్నారా.. దేశభక్తి, జాతీయవాదం మీలో మచ్చుకైనా కన్పించవా అని నిలదీశారు. కాగా, దక్షిణాదికి అన్యాయంపై చర్చకు సిద్ధపడాలని ఎంపీ రఘునందన్‌రావు సవాల్ చేశారు. కాంగ్రెస్‌లోలా సీల్డ్‌కవర్‌లో సీట్ల పెంపు సంఖ్య ఉండదని ఎద్దేవా చేశారు. పార్లమెంటులో అన్ని పార్టీలతో చర్చించిన తర్వాతే డీలిమిటేషన్‌పై తుది నిర్ణయం ఉంటుందన్నారు. ఉత్తరాదిలో ఎక్కువ, దక్షిణాదిలో తక్కువగా పార్లమెంట్ స్థానాలు పెరుగుతాయని అవగాహన లేని వారు గగ్గోలు పెడుతున్నారని విమర్శించారు. అన్ని రాష్ట్రాల్లోని లోక్‌సభ స్థానాల్లో 50 శాతం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం ఒక ప్రతిపాదన చేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌కి 80 సీట్లు ఉంటే 160 అవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి ఓ టీవీ ఛానల్ మాట్లాడారు.. 80 ఉంటే 120 అవుతాయి కానీ 160 ఎలా అవుతాయో ఆయన చెప్పాలి.' అని రఘునందన్ కోరారు.



# వరంగల్‌లో ప్రత్యేక వాతావరణ వ్యవస్థ ఏర్పాటు చేయాలి

**లోక్‌సభలో ఎంపీ డా.కడియం కావ్య డిమాండ్**

**జనోదయ : హనుమకొండ,మార్చి 25**



వరంగల్ జిల్లాలో ఆధునిక వాతావరణ పర్యవేక్షణ సదుపాయాల్లో ఉన్న లోటుపాట్లను వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. ఇటీవలి కాలంలో తీవ్ర వాతావరణ మార్పులు పెరుగుతున్న నేపథ్యంలో, జిల్లాలో తగిన స్థాయి వాతావరణ మౌలిక సదుపాయాలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోందని ఎంపీ పేర్కొన్నారు. ఈ అంశంపై స్పందించిన భూ విజ్ఞాన శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ మాట్లాడుతూ, ప్రస్తుతం వరంగల్ జిల్లాలో ఐదు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్లు (ఏ డబ్ల్యూ ఎస్ ), వర్షపాతం కొలిచే గేజ్‌లు పనిచేస్తున్నాయని తెలిపారు. అయితే, వరంగల్‌లో డాప్లర్ వెదర్ రాడార్ (డి డబ్ల్యూ ఎస్ ) ఏర్పాటు చేయలేదని స్పష్టం చేశారు. హైదరాబాద్, విశాఖపట్నంలో ఉన్న రాడార్ల ద్వారా వరంగల్ ప్రాంతానికి సేవలు అందుతున్నాయని చెప్పారు. అలాగే,వరంగల్ జిల్లాలో ప్రత్యేకంగా వరద హెచ్చరిక కేంద్రం (ఫ్లడ్ ఫోరకాస్టింగ్ స్టేషన్ ) లేకపోయినా,సమీప జిల్లాల్లో ఉన్న కేంద్రాల ద్వారా పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని కేంద్రమంత్రి వివరించారు. దీనిపై వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య స్పందిస్తూ, ఇతర ప్రాంతాలపై ఆధారపడటం వల్ల అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందనలో లోపాలు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా స్థాయిలోనే ఖచ్చితమైన వాతావరణ అంచనాలు, మెరుపు హెచ్చరిక వ్యవస్థలు, క్లైమేట్ రెసిలియెన్స్ మెకానిజంలను బలోపేతం చేయాలని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేంద్రాన్ని కోరారు. ప్రస్తుతం ప్రభుత్వం అమలు చేస్తున్న అలర్ట్ వ్యవస్థలు, 'మిషన్ మౌసమ్' వంటి కార్యక్రమాలు ఉన్నప్పటికీ, వరంగల్ వంటి సున్నిత ప్రాంతాల కోసం ప్రత్యేక పెట్టుబడులు అవసరమని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఎంపీ స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు ముందస్తు చర్యలు, సమగ్ర విపత్తు నిర్వహణ వ్యవస్థలను మరింత పటిష్టం చేయాలని కేంద్ర ప్రభుత్వన్ని ఎంపీ డాక్టర్ కడియం కావ్య కోరారు.

# హాస్పిటల్ కార్మికులకు వేతనాలు ఇవ్వకపోవడం సిగ్గుచేటు

**సిఐటియు**

**జనోదయ : మంథని**



మంథని ప్రభుత్వ ఆస్పత్రి మరియు మాత శిశు కేంద్రంలో పనిచేస్తున్న పేషంట్ కేర్, సెక్యూరిటీ, సానిటరీ కార్మికులకు రెండు నెలలుగా వేతనాలు ఇవ్వకపోవడం పట్ల సిఐటియు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఉగాది పండగ రోజున కూడా కార్మిక కుటుంబాలు ఉపవాసం ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ,ప్రభుత్వం వేతనాలు విడుదల చేసినప్పటికీ కాంట్రాక్టర్ కార్మికులకు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. నెలకు కేవలం రూ.7000 వేతనంతో జీవనం సాగించడం కష్టమని పేర్కొన్నారు. వెంటనే బకాయి వేతనాలు చెల్లించడంతో పాటు, భవిష్యత్ టెండర్లలో వేతనాలు పెంచి, పిఎఫ్ వంటి సౌకర్యాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఏల్పుల సురేష్, కార్మికులు చందు,రమ, స్వరూప, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదప్రజల అభివృద్ధికే కాంగ్రెస్ కట్టుబాటు

**అసెంబ్లీలో ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు**

**జనోదయ, హనుమకొండ, మార్చి 25:** వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు,బలహీన వర్గాల పార్టీ అని,వారి అభివృ ద్ధికి కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు. బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ...ఇంది రమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వంలోనే పేదల సొంతింటి కలనిజమవుతుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు అ వసరం..ప్రతి ఒక్కరూ ఆత్మగౌరవంతో జీవించాలంటే సొంత ఇల్లు అవసరమని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇండ్లు అందిస్తూ వారికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలిపారు. ఇందిర మ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నప్పుడు పేదల కళ్లల్లో కనిపించే ఆనందం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని అన్నారు. గృహప్రవేశ కార్యక్రమాల్లో లబ్ధిదారులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఫోటోతో ఇళ్లలోకి ప్రవేశించడం గొ ప్ప విషయమని పేర్కొన్నారు. ప్రతి పౌరుడికి కూడు,గూడు, నీడ కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని తెలిపారు.



**ప్రైవేటు కంపెనీ సహకారంతో...**

వర్ధన్నపేట నియోజకవర్గంలో అధికంగా దళితులు ఉన్నారని, ఇందిరమ్మ ఇండ్లు నిర్మించు కునే స్థోమత లేని వారికి మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఒక ప్రైవేట్ కంపెనీ సహకారంతో 25 ఇళ్లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు సీఎం రేవంత్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఈ అంశంపై చర్చించినట్లు తెలిపారు. ఎస్సీ,ఎస్టీలు అధికంగా ఉన్న నియోజకవర్గాలకు ఎక్కువ ఇళ్లు కేటాయిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు.

**సీఎంకు కృతజ్ఞతలు..**

సీఎం రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకి, మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వర్ధన్నపేట ప్రజల తరపున ఎ మ్మెల్యే ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## 42 ఏళ్ల కాంగ్రెస్ అనుబంధానికి ముగింపు పలికిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**జనోదయ : జగిత్యాల,మార్చి 25**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో వేలాది మంది అనుచరులసుమారు నాలుగు దశాబ్దాలకు పైగా కొనసాగిన కాంగ్రెస్ పార్టీతో తన ఆయన కాంగ్రెస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. కొంతకాలంగా పార్టీలో తనకు తగిన ప్రాధాన్యం దక్కడం లేదనే అసంతృప్తితో ఉన్న జీవన్ రెడ్డి, ఈ పరిస్థితుల నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆయన తన రాజీనామా లేఖను అధికారికంగా విడుదల చేస్తూ,పార్టీతో ఉన్న 42 ఏళ్ల రాజకీయ అనుబంధాన్ని తెంచుకున్నారు. జీవన్ రెడ్డి నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారగా, ఆయన భవిష్యత్ రాజకీయ ప్రయాణంపై ఆసక్తికర చర్చలు కొనసాగుతున్నాయి.

## ఈనెల 28న మంథనిలో జాతీయ లోక్ అదాలత్

**జనోదయ : మంథని**

మంథని పట్టణంలోని సీనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కాంప్లెక్స్ ప్రాంగణంలో ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని మండల న్యాయ సేవల కమిటీ ఛైర్మన్, మంథని సీనియర్ సివిల్ జడ్జి భవాని తెలిపారు. అన్ని రకాల సివిల్, రాజీపడదగిన క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం ఈనెల 28న ఉదయం 10.30 గంటలకు జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కాక్షిదారులు పాల్గొని జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి భవాని కోరారు.

## అరైవ్-అలైవ్ ఫేజ్-3లో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం



**జనోదయ : మంథని**

రోడ్డు ప్రమాదాలను తగ్గించడం,ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహ న పెంపొందించడం లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్-అలైవ్"ఫేజ్--3 కార్యక్రమంలో భాగంగా,ఈరోజు పెద్దపల్లి పట్టణంలోని బస్ స్టాండ్ జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ పోలీసులు వాహన దారులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని,ప్రజలు నిబం ధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని కోరారు. వాహన దారులు,ఆటో డ్రైవర్లు,బైక్ రైడర్లు మరియు పాదచారులకు రోడ్డు నిబంధనలపై వివరంగా సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, మొబైల్ ఫోన్ ఉపయోగించకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజవర్ధన్,ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రశాంతంగా మున్సిపల్ తై బజార్ వేలం ప్రక్రియ

**జనోదయ, మందమర్రి మార్చి 25:**

మున్సిపాలిటీ పరిధిలో 2026-27 ఆర్థిక సం,,లో తై బజార్,వార సంతల నిర్వహణ కోసం నిర్వహించిన వేలం ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన వేలంపాటలకు పలువురు ఔత్సాహికులు ముందుకు వచ్చి వేలం ప్రక్రియలో పాల్గొన్నారు. వేలం పాటలో పట్టణానికి చెందిన డి తిరుపతి, ఎండి సలామొద్దీన్,ఆడెపు వేణు,తుంగపిండి విజయ్ కుమార్,కనుకుంట్ల సుదర్శన్‌లు పోటీ పడగా పోటాపోటీగా సాగిన వేలం పాటలో విజయ్ కుమార్ రూ.4,78,900/- (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై ఎనిమిది వేల తొమ్మిది వందలు మాత్రమే)కు వేలం పాట పాడి, తై బజార్, వార సంత నిర్వహణ హక్కులను దక్కించు కున్నారని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు తెలిపారు. ఈ వేలం ప్రక్రియలో మున్సిపల్ రెవెన్యూ ఆఫీసర్ పి క్రిష్ణ ప్రసాద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఈ వసంత్, సిస్టమ్ మేనేజర్ ఏ శిరీష్ లు పాల్గొన్నారు.



# పీడిత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు సురవరం

**సురవరం స్ఫూర్తితో ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు**

**సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి**

**సిపిఐ ఆధ్వర్యంలో సురవరం జయంతి వేడుకలు**

**జనోదయ, హనుమకొండ, మార్చి 25:**



పీడత పేద ప్రజల అభ్యున్నతికి కృషిచేసిన విప్లవ యోధుడు, విరోచిత విప్లవ పోరాటాలని మలుపు తిప్పిన సిపిఐ సీనియర్ నాయకులు, సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి, మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి అని, నమ్మిన సిద్ధాంతం కోసం అవిశ్రాంత పోరాటం చేస్తూ తుది శ్వాస విడిచే వరకు నిలబడ్డ మహోన్నత వ్యక్తి అని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు సాగిస్తామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి అన్నారు. హనుమకొండ మండలంలోని గుండ్ల సింగారం గ్రామంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో సిపిఐ హనుమకొండ మండల సమితి అధ్వర్యంలో సురవరం సుధాకర్ రెడ్డి 84వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, నాయకులు సురవరం చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి మాట్లాడుతూ 1942లో మహబూబ్ నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన సుధాకర్ రెడ్డి 1960 వచ్చేసరికి ఏఐఎస్ఎఫ్ విద్యార్ధి నేతగా ఎదిగి 1966 లో అఖిల భారత విద్యార్థిసమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, 1972లో అఖిల భారత యువజన సంఘం(ఏ ఐవైఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారని, అనేక ప్రజా పోరాటాలో ప్రత్యక్షంగా పాల్గొన్న గొప్ప విప్లవకారుడని, 2007 నుండి జాతీయ ఉప ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తూ 2012 నుండి 2019 వరకు సిపిఐ మూడు పర్యాయాలు జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారని, రాజకీయాలలో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న నిబద్ధత నిజాయితీ క్రమశిక్షణకు మారుపేరుగా పార్టీలో అంచలంచలుగా ఎదిగినారని, వక్తగా మార్క్సిస్ట్ సిద్ధాంతకర్తగా ఎదిగిన నేత అని తెలిపారు. 1998లో 2004లో నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా 2 సార్లు పనిచేసిన ఆయన ఆ పదవులకు వన్నెతెచ్చి నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా కృషి చేసి ఉత్తమ పార్లమెంట్ పార్లమెంటరియన్ గా పేరు తెచ్చుకొని అనేక కమిటీలలో బాధ్యతలు నిర్వహించిన గొప్ప మేధావి అని కొనియాడారు. తొలినాళ్ల నుండి చివరి వరకు కమ్యూనిస్టు పార్టీతోనే ఉంటూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పని చేశారని చెప్పారు.ఆయనకున్న ఆస్తులను ప్రజలకు ధారా దత్తం చేసి ప్రజాసేవలో నిమగ్నమైన నిబద్ధతగల నేతని తెలిపారు. ప్రపంచ కార్మిక నాయకుడిగా పని చేస్తూ ప్రపంచవ్యాప్తంగా ఆలోచిస్తూ స్థానికంగా ఉద్యమించండి అని ఉద్బోధించిన విప్లవోద్యమ నేత అని అన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చరిత్రలో నిలిచి పోతుందన్నారు. సురవరం ఆశయాల సాధన కోసం పయనిస్తూ ఆయన చూపిన మార్గాన ముందుకు సాగాలని, ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించడమే సుధాకర్ రెడ్డి గారికి ఘనమైన నివాళులు అర్పించిన వాళ్ళమవుతామని, వారి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై విస్తృత పోరాటాలు సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్, మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె రాజయ్య, కట్కూరి కృష్ణ, నాయకులు పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, పూజారి నరేందర్, తాటికంటి మమత, తాటికొండ ప్రశాంత్, బొమ్మకంటి మహేష్, రాయబారపు రాణేష్, కాలనీ వాసులు తోట రామారావు, రాయబారపు కిషన్, భూక్యా సురేష్, ఐదులపురం గాయత్రి, గాండ్ల కవిత, సాలేంద్ర భాగ్యలక్ష్మి, నర్సమ్మ, సరోజన,శ్యామల రాణి,యు.రమ్య,బి. సుమలత, బి.రమా, ఎం.శిరీష,ఎం కవిత, వి.సుమలత,దామెర సరిత, పాల్గొన్నారు.

# క్యాతనపల్లిలో గులాబీ జెండా ఎగురవేస్తాం

**కాంగ్రెస్ అక్రమాలను అడ్డుకుంటాం**

**ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి**

**జనోదయ మందమర్రి మార్చి 25:**



క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నికల సందర్భంగా అక్రమాలకు పాల్పడిన కాంగ్రెస్ పార్టీ దురాగతాలను అడుగడుగున అడ్డుకొని క్యాతనపల్లి మున్సిపాలిటీపై గులాబీ జెండా ఎగురవేస్తామని ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ ధీమా వ్యక్తం చేశారు. క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎన్నిక సందర్భం గా అధికార పార్టీ నాయకులు బనాయించిన అక్రమ కేసులో హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేయడంతో నిబంధనల ప్రకారం బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ లో హాజరై స్టేషన్లో సంతకాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ప్రజలు బిఆర్ఎస్–సిపిఐ కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇచ్చినప్పటికీ అధికార పార్టీ అడ్డదారిలో చైర్మన్ దక్కించుకునేందుకు కుట్రపూరితంగా వ్యవహరించి అక్రమ కేసులు బనాయించిం దని మండిపడ్డారు. మున్సిపల్ చైర్మన్ స్థానం కోసం అధికార పార్టీ అడ్డదారులు తొక్కుతూ బిఆర్ఎస్ సిపిఐ కౌన్సిలర్ లను ప్రలోభాలకు గురిచేసినప్పటికీ వారు లొంగక పోవడంతో అక్రమ కేసులు పెట్టి ఎన్నికలు జరుగకుండా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిందని తీవ్రంగా విరుచుకు పడ్డారు. అధికార పార్టీ ఎన్ని అక్రమాలకు పాల్పడిన ప్రజా తీర్పు మేరకు క్యాతనపల్లి మున్సిపాలిటీని బిఆర్ఎస్ సీపీఐ కూటమి దక్కించుకుంటుందని, ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామిడి కుమార్, కుర్మ దినేష్, మహేందర్, బెల్లం అరుణ్, సీపెల్లి సాగర్, ఆర్నె సమ్మయ్య, మద్ది శంకర్, కొంగల తిరుపతిరెడ్డి, సుదర్శన్, లు పాల్గొన్నారు.

# సమృద్ధిగా పేట్రోల్,డిజిల్ స్టాక్

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**భయంతో అనవసరపు కొనుగోలు చేయవద్దు**



**జనోదయ : మంథని**

జిల్లాలో సమృద్దిగా పేట్రోల్,డిజిల్ స్టాక్ ఉందని, ప్రజలు అనవ సర భయాందోళనకు గురి కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పెట్రోల్, డిజిల్ స్టాక్ పట్ల కొంతమంది అనవసరపు ప్రచారాలు చేయడం వల్ల ప్రజలలో కొంత భయాందోళన ఉందని, మన జిల్లా పరిధిలో పెట్రోల్ డీజిల్‌కు ఎటువంటి కొరత లేదని, ప్రతి పెట్రోల్ బంకు దగ్గర అవసరమైన మేర స్టాక్ అందుబాటులో ఉందని అన్నారు.జిల్లాలో ఉన్న పెట్రోల్ డీజిల్ స్టాక్ పై ఎప్పటికప్పుడు సంబంధిత ఐఓసిఎల్, బిపిసిఎల్,హెచ్ పి సిఎల్ ఏజెన్సీ లతో సమీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు.ప్రజలు భయాందోళనతో అధికంగా పెట్రోల్ ,డీజిల్ కొ నుగోలు చేయడం వల్ల పెట్రోల్ బంకుల వద్ద స్టాకు త్వరగా ము గుస్తుందని కలెక్టర్ తెలిపారు.పెట్రోల్ బంకుల దగ్గర అవసరమైన మేర పెట్రోల్ డీజిల్ ఎప్పటికప్పుడు రీ ఫిల్ చేసేందుకు చర్యలు చేపట్టామని,జిల్లాకు సరఫరా రెగ్యులర్‌గా జరుగుతుందని, మన రామగుండం లో ఉన్న ఐఓసిఎల్, హెచ్.పి.సి.ఎల్ డిపోల నుంచి పెట్రోల్ బంక్ లకు ఎప్పటికప్పుడు రీఫిల్ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరు అనవసరపు భయాందోళనలకు గురికావద్దని, జిల్లాలో సమృద్ధిగా పెట్రోల్ డీజిల్ స్టాక్ ఉందని కలెక్టర్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

# సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలి

**వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్**

**జనోదయ : కాజీపేట,మార్చి 25**



ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడం ఆటో డ్రైవర్ల ప్రధాన బాధ్యత అని, వరంగల్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకై రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చర్యలలో భాగంగా, “ూతీతీఅజవ ూశ్రీఅజవ” కార్యక్రమాన్ని బుధవారం నుండి ఈ నెల 31వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కాజీపేట రైల్వే ఆడిటోరియంలో వరంగల్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్ వలన జరిగే ప్రమాదాలను నివారించాలని సూచించారు. ప్రయాణికుల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని వాహనం నడపాలని, మితిమీరిన ప్రయాణికులను ఎక్కించకూడదని తెలిపారు.డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి వాహనం నడపడం వంటి చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని హెచ్చరించారు.ప్రమాణం చేసిన ఆటో డ్రైవర్ లు...కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీస్ అధికారులు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ముఖ్యమైన సూచనలు అందించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద జాగ్రత్తలు తీసుకోవడం, సీట్ బెల్ట్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతపై తమ బాధ్యతను గుర్తించి, నిబంధనలు పాటిస్తామని ప్రమాణం చేశారు .సమావేశంలో సెంట్రల్ జోన్ డిసిపి దార కవిత, ట్రాఫిక్ అదనపు డీసీపీ ప్రభాకర్ రావు, ట్రాఫిక్ కాజీపేట ఏసీపీలో సత్యనారాయణ, ప్రశాంత్ రెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు వెంకన్న, సీతారెడ్డి, సుజాత తో పాటు కాజీపేట ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190



# ప్రభుత్వ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఇందిరమ్మ ఇండ్లను పూర్తి చేసుకోవాలని పిలుపు



**జనోదయ : సరిసిల్ల జిల్లా ప్రతినిధి**

ఎల్లారెడ్డిపేట మండలంలో. ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద అందిస్తున్న రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకుని ఇండ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.బుధవారం ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో హౌసింగ్ మోడల్ హౌస్‌ను ఆమె అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద ఎంపికైన పైలెట్ గ్రామం గుండారంలో పండుగ వాతావరణంలో. గృహ ప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిద్దాల అఖిల, కంకణాల శ్రీలత, ఇందిరాల మమత, లకావత్ సునీతలకు చెందిన ఇండ్లను ప్రారంభించి, లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఫిల్లర్ రూఫింగ్‌తో ఖర్చు తగ్గింపు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక"లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వరకు వివిధ శాఖల ద్వారా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన మోడల్ హౌస్‌లో ఫిల్లర్ రూఫింగ్ విధానాన్ని ఉపయోగించడం వల్ల నిర్మాణ ఖర్చు తగ్గడమే కాకుండా ఇంటి లోపల ఉష్ణోగ్రత కూడా తగ్గుతుందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం నాలుగు విడతల్లో రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నదని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరల్లోనే ఇండ్ల నిర్మాణం జరిగేలా అవగాహన కల్పించాలని, అవసరమైన సామగ్రి, కార్మికులు అందుబాటులో ఉండేలా చూడాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు.





### కోల స్నేహకు

# శివంగి

### ఉత్తమ ఆత్మీయ పురస్కారం

**జనోదయ : సరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం నేరేళ్ళ గ్రామానికి చెందిన కోల స్నేహకు పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గాయనికి హైదరాబాదులోనీ రవీంద్ర భారతి లో అందించడం జరిగింది. చిన్నప్పటినుండి పాటలంటే ప్రాణంగా ముందడుగు వేసి వందకు పైగా పాటలు రాసి పాడి జానపద గేయాలతో రాణిస్తున్న కోల స్నేహ రాజన్న సిరిసిల్ల జిల్లా, తంగళ్లపల్లి మండలం , నేరేళ్ళ వాస్తవ్యురాలు అల్లిబిల్లి సోకులాడి సిట్టమ్మి పాటతో ప్రజల మనసులు గెలుచుకొని తల్లి తండ్రులు విజయ మల్లేశం, భర్త వినయ్ కుమార్, అత్త మామలు,తన సోదరుడు ఇచ్చోడ శేఖర్ సహకారంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పీపుల్స్ మీడియా పాయింట్ వారి శివంగి ఆత్మీయ పురస్కారం ఉత్తమ జానపద రచయిత,గా యనిగా రవీంద్ర భారతి హైదరాబాదులో అందుకోవడం జరిగింది.తన విజయానికి తల్లి తండ్రులు విజయ మల్లేశం,భర్తవినయ్ కుమార్,సోదరుడు ఇచ్చోడ శేఖర్ అని తెలియజేసింది.

# సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలి

### జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారీ కేంద్రం ప్రారంభం



**జనోదయ : సరిసిల్ల జిల్లా ప్రతినిధి**

రైతులు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లో భాగంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కోనరావుపేట మండలం ధర్మారంలో సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తుల తయారి కేంద్రంలో బుధవారం కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సేంద్రియ ఉత్పత్తుల తయారీ కేంద్రంలో కషాయాలు, సేంద్రియ ఎరువు అలాగే తయారీ విధానం పశువుల పెంపకం ఇతర అంశాలను కలెక్టర్ పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ..... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసేందుకు రైతులకు మద్దతుగా నిలుస్తున్నాయని తెలిపారు. జిల్లాకు 9 బయో ఇన్ పుట్ రిసోర్స్ సెంటర్ సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు తయారీ కేంద్రాలు) మంజూరు చేసిందని వెల్లడించారు. ఒక్కో కేంద్రానికి లక్ష రూపాయలు అందజేసిందని తెలిపారు. ఆయా కేంద్రాల్లో సేంద్రియ ఎరువులు, కషాయాలు ఆవు పేడ ఇతర పదార్థాలతో సిద్ధం చేసిన వాటిని రైతులు సాగులో వినియోగించుకునేందుకు తోడ్పాటు అందించేందుకు ఈ కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు రైతులు తమ పరిధిలోని సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తి తయారీ కేంద్రాలు సందర్శించి సాగులో ఆయా ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. రైతులకు వ్యవసాయ శాఖ ఆర్థికంగా భరోసా ఇస్తుందని తెలిపారు. దీంతో నేలకు పర్యావరణానికి ఎంతో మేలు అని కలెక్టర్ వివరించారు.ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, తహసీల్దార్ వరలక్ష్మి, ఎంపీడీఓ నటరాజ్, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# ఇండ్ల పట్టాల కోసం వినతి పత్రం



**జనోదయ, హనుమకొండ, మార్చి 25:**

హనుమకొండ జిల్లా ఇంచార్జి మంత్రి, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పల్లె వేల్పుల భగత్ సింగ్ నగర్ ఒకటవ డివిజన్ కాలనీ వాసులకు ఇండ్లు మంజూరు చేసి పక్కా ఇల్లు నిర్మించాలని కలిసి వినతి పత్రం ఇచ్చిన సిపిఐ మాజీ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కర్రేబిక్షపతి, జిల్లా సమితి సభ్యులు.అల్వాల రాజు, కార్యవర్గ సభ్యులు కొట్టెపాక రవి, వేలు మహేష్ పాల్గొన్నారు

### తెలంగాణ ఉద్యమ కారులను

# ప్రభుత్వం ఆదుకోవాలి



**జనోదయ, మందమర్రి మార్చి 25:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో పోరాడిన ఉద్యమకారులను గుర్తించి వారికి స్వాతంత్ర్య సమరయోధులతో సమానంగా హక్కులు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా కన్వీనర్ కోలుగూరి విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో బుధవారం ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యమ కారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించి, ప్రభుత్వ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని, స్వయం ఉపాధి కోసం పది లక్షల రూపాయలు అందించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థలలో ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. ఉద్యమకారుల హక్కులు సాధించే వరకు ఫోరం కృషి చేస్తుందన్నారు. త్వరలో విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసి నూతన కమిటీ ఎన్నుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం కో కన్వీనర్ మడిపల్లి వెంకటేశం గౌడ్, సభ్యులు వేముగంటి రవీందర్, పల్లె నరసింహులు, పోలు కుమార్, ఎండి ఖలీం, నామని ముత్తయ్య , కొండిల్ల శ్రీనివాస్, ఎండి పాషా, కే సారంగం, పలిగిరి కనక రాజు, పెనుగొండ సమ్మయ్య, తోగరి లింగమూర్తి, బత్తుల సరిత లు పాల్గొన్నారు.

జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం
Red 914/2015
జర్నలిస్టుల సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టుల హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...
సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం: 9618616110

# దేశంలో ఇంధన కొరత లేదు

### త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయి
### అఖిలపక్ష సమావేశంలో కేంద్రం వెల్లడి
### పార్లమెంటులో సమగ్రంగా చర్చించాలి : కాంగ్రెస్

**న్యూఢిల్లీ, మార్చి 25 :** దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ కొరత లేదని, వీటి సరఫరా పూర్తిగా నియంత్రణలోనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. ఇప్పటికే నాలుగు భారతీయ నౌకలు హోర్ముజ్ జలసంధిని దాటాయని, త్వరలో మరిన్ని నౌకలు రాబోతున్నాయని పేర్కొంది. ఇతర దేశాల నౌకలు ఆ మార్గాన్ని దాటలేని క్లిష్ట పరిస్థితుల్లో.. ఇది భారత్‌కు విజయమని అభివర్ణించింది. పశ్చిమాసియా పరిస్థితిపై కేంద్రం బుధవారం సాయంత్రం పార్లమెంట్ హౌస్ ప్రాంగణంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధం వల్ల భారత్‌కు ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి సిద్ధం చేసిన కార్యాచరణను ప్రభుత్వం వివరించింది. దేశంలో పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని, సామాన్యులపై ఎలాంటి భారం పడకుండా చూస్తామని భరోసా కల్పించే ప్రయత్నం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధం ఎంతకాలం కొనసాగుతుందనే దానిపై అనిశ్చితి ఉన్నప్పటికీ భారత్ అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లాగా భారత్ దళారీ (మధ్యవర్తిత్వం చేసే) దేశం కాదని విదేశాంగ మంత్రి జైశంకర్ అన్నారు. అమెరికా–ఇరాన్ మధ్య చర్చలకు మధ్యవర్తిత్వం వహించడంలో పాకిస్థాన్ పాత్రపై విపక్షాలు ఆందోళన వ్యక్తం చేయగా ఆయన ఈ వ్యాఖ్య చేశారు. భారత్ దౌత్యపరమైన ప్రయత్నాలను ఎంతో చురుగ్గా చేస్తోందన్నారు. ఇంధనం, ఎరువులు, సరుకులకు ఎలాంటి ఇబ్బందీలేదని పెట్రోలియం మంత్రి హర్దీప్ సింగ్ పూరి చెప్పారు. కాగా, దేశంలో ఇంధన పరిస్థితి స్థిరంగానే ఉందన్న ప్రభుత్వ వివరణతో తాము ఏకీభవించడం లేదని కాంగ్రెస్ ఎంపీ తారిఖ్ అన్వర్ తెలిపారు. అఖిలపక్ష భేటీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పశ్చిమాసియా సంక్షోభంపై పార్లమెంటు ఉభయసభల్లోనూ సమగ్ర చర్చ జరగాలని, కానీ ఈ అంశంపై ప్రభుత్వం సరైన హామీ ఇవ్వలేదని చెప్పారు. దేశంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ (ఎల్పీజీ) కొరత లేదని ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐవోసీఎల్), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్), హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) బుధవారం ప్రకటించాయి. తమ పరిధిలోని పెట్రోల్ బంకులు ఎప్పటిలాగే సాఫీగా పనిచేస్తున్నాయని, కొరత ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలకు సూచించాయి. ప్రజలు ఆందోళనతో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీని అతిగా కొనుగోలు చేయవద్దని కోరాయి. వంటగ్యాస్ కొరత పేరుతో కొన్ని హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగదారులపై ఎల్పీజీ చార్జీలు విధించటం చట్ట వ్యతిరేకమని కేంద్ర వినియోగదారుల రక్షణ సంస్థ (సీసీపీఏ) ప్రకటించింది. ఇలాంటి చార్జీలు విధించే హోటళ్లపై వినియోగదారుల రక్షణ చట్టం–2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. మెనూలో ప్రచురించిన ధరల ప్రకారమే వసూలు చేయాలని స్పష్టం చేసింది. పశ్చిమాసియాలో యుద్ధంతో ఎల్పీజీ సరఫరాలో అవాంతరాలు ఏర్పడుతున్న నేపథ్యంలో గ్యాస్ పైప్‌లైన్ నెట్‌వర్క్ వేగవంతానికి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పైపుడ్ నేచురల్ గ్యాస్ (పీఎన్‌జీ) అందుబాటులో ఉన్న చోట్ల 3 నెలల్లోపు దానికి మారకుంటే గృహ వినియోగదారులకు ఎల్పీజీ సిలిండర్ల సరఫరా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం.. పైప్‌లైన్ గ్యాస్ అందుబాటులో ఉన్న చోట్ల, అధికారులు ఆ సమాచారం ఇచ్చిన తర్వాత కూడా గృహ వినియోగదారులు మూడు నెలల్లోగా ఆ సదుపాయాన్ని ఎంపిక చేసుకోకపోతే నోటీసులు ఇచ్చి తర్వాత ఎల్పీజీ సిలిండర్ల సరఫరా నిలిపివేస్తారు. పైప్‌లైన్ కనెక్షన్ ఇవ్వడంలో సాంకేతిక ఇబ్బందులు ఉన్నప్పుడు మాత్రమే ఎల్పీజీ సిలిండర్ల సరఫరా కొనసాగిస్తారు. దీనికి సంబంధిత అధికారి నుంచి నిరభ్యంతర పత్రం తీసుకోవాల్సి ఉంటుంది. పీఎన్‌జీ అయితే పైప్‌లైన్ ద్వారా నేరుగా వంటగదిలోకే వస్తుంది. పైప్‌లైన్ గ్యాస్ అనుమతులను వేగవంతం చేయడానికి, స్థిరమైన చార్జీలు ఉండేలా కూడా ప్రభుత్వం నిత్యావసర వస్తువుల చట్టం కింద ఆ ఆదేశాలు జారీ చేసింది.





### సీసీ రోడ్డు నిర్మాణ పనులను
## ప్రారంభించిన సర్పంచ్

**జనోదయ, మంథని:**

రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, శ్రీనుబాబు ఆదేశాల మేరకు మంథని మండలంలోని మైదిపల్లి గ్రామ పంచాయితి లో 10 లక్షల విలువ చేసే సీసీ రోడ్డు పనులను మంగళవారం సర్పంచ్ పంతంగి లక్ష్మణ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, ఉపసర్పంచ్ కేతం స్వప్న,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కేతం రమేష్, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి అక్కపాక సదయ్య, మాజీ సర్పంచ్ పెట్టం రాజేశం,వార్డు సభ్యులు, వేల్పుల శ్రీకాంత్,గడ్డం రాజేష్. వేల్పుల రమ,పంతంగి ప్రవలిక, అప్పని రాజయ్య యూత్ అధ్యక్షులు లైశెట్టి శ్రీధర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మియాపూర్ సర్కిల్-48లో శానిటేషన్ పనులపై
## సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ పరిశీలన

**జనోదయ శేరిలింగంపల్లి, మార్చి 25 :**

మియాపూర్ సర్కిల్–48 పరిధిలోని మైత్రి నగర్ ప్రాంతంలో శానిటేషన్ కార్యకలాపాలను సిఎంసి కమిషనర్ పరిశీలించారు. ఈ ప్రాంతంలోని రోడ్లపై ఉన్న గుంతలను (పోత్‌హోల్స్) పరిశీలించి, వాటి మరమ్మతులపై అధికారులకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మైత్రి నగర్ ఫేజ్–2 పార్క్‌ను సందర్శించి, పార్క్ నిర్వహణ, పరిశుభ్రత, పచ్చదనం పరిరక్షణపై సమీక్ష నిర్వహించారు. ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు పార్క్ అభివృద్ధి పనులను మరింత మెరుగుపరచాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఫుట్ పాత్ ఆక్రమణలు సర్వీస్ రోడ్లో వ్యాపార కార్యక్రమాలు లేకుండా తనిఖీ చేయాలని , స్కూల్ లు ,కాలేజీలు భవనాల అనుమతులు పరిశీలించాలని ఈ సందర్భంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (డిఈఈ), అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (సీఎస్ డబ్ల్యూ ఎం), సానిటేషన్ సూపర్వైజర్లు (ఎస్ఎస్) రామ్‌కీ సంస్థ ప్రతినిధులు హాజరయ్యారు. అధికారులు మియాపూర్ సర్కిల్–48లో కొనసాగుతున్న శానిటేషన్ పనులు, ఫీల్డ్ స్థాయి అమలు పరిస్థితులను కమిషనర్‌కు వివరించారు. ఈ తనిఖీ ద్వారా మియాపూర్ ప్రాంతంలో శానిటేషన్ వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి అధికార యంత్రాంగం కృషి చేస్తున్నట్టు స్పష్టమవుతోంది. రోడ్ల మరమ్మతులు, పార్కుల సంరక్షణ, చెత్త నిర్వహణ వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన వాతావరణం కల్పించే దిశగా చర్యలు కొన సాగుతున్నాయి.



# నీరు జీవం..
# దానిని కాపాడటం మన బాధ్యత




### గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలి
### రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి

**జనోదయ : డి. హీరేహాళ్ మార్చి 25**

ఈ వేసవి కాలంలో మూడు నెలల పాటు గ్రామాలలో ఎక్కడ కూడా నీటి సమస్య తలెత్తకుండా అధికార సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు పాటించాలని రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతరెడ్డి సూచించారు. దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాలలో రోజురోజుకి నీటి కొరత ఉత్పన్నమవుతున్నదని ఈ నీటి కొరతను అధిగమించేందుకుగాను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాజ్య జల్ ఉత్సవ్ అనే మాత్రమే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా బుధవారం నాడు మండల కేంద్రంలో ఉన్నటువంటి మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి అధ్యక్షతన అన్ని శాఖల మండల గ్రామస్థాయి అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది ఇందులో భాగంగా ఈ సందర్భంగా సిబ్బందికి సూచిస్తూ నీరు జీవం దానిని కాపాడటం మన బాధ్యత. నీటి కొరత రాకుండా ముందుగానే జాగ్రత్త పడదాం. రాజ్య జల్ ఉత్సవ్ ద్వారా నీటి విలువనుతెలుసుకుని, ప్రతి బొట్టును ఆదా చేద్దాం అని అన్నారు ముఖ్యంగా గ్రామాలలో నీటి విలువ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అలాగే వర్షపు నీటిని ఎక్కడికక్కడ ఆదా చేస్తూ భూగర్భ జలాలను పెంపొందించేందుకు తగు చర్యలు కూడా చేపట్టాలని ఈ సందర్భంగా అన్నారు గ్రామాలలో ఎక్కడైనా నీటి సమస్య ఉత్పన్నమైనట్లయితే వెంటనే స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులకు సమాచారం అందించాలని తద్వారా తగు చర్ల ద్వారా గ్రామాలలో నీటి సమస్యను పరిష్కరించేందుకు ఆకారం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు అలాగే గ్రామాలలో కొన్ని కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగినదని స్థానిక ప్రజా ప్రతినిధులకు అధికారులు అందుబాటులో ఉంటూ ఆ అభివృద్ధి కార్యక్రమాలకు దోహదపడాలని అన్నారు అలాగే గ్రామస్థాయి అధికారులు ఎవరైనా విధుల పట్ల నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి వారిపై చర్యలు తీసుకునేందుకు కూడా ఆస్కారం ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం నందు డి ఎల్ డి వో నాగేశ్వర రావు, ఎంపీడీవో దాసా నాయక్, ఏవో బలరాం, ఏఈ ధనుంజయ, ఈఓపిఆర్డి యోగానంద్, జూనియర్ అసిస్టెంట్ నారాయణస్వామి, తదితరు సిబ్బంది పాల్గొన్నారు

### మక్త మహబూబ్‌పేట్‌లో
## అక్రమ నిర్మాణాలపై చర్యలు వేగవంతం చేయాలి

**-బీఆర్ఎస్ నేత తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి**

**జనోదయ: శేరిలింగంపల్లి, మార్చి 25 :** మక్త మహబూబ్‌పేట్ డివిజన్ పరిధిలోని సాయినగర్, రెడ్డి కాలనీ లోని 44 సర్వే నంబర్‌లో అనుమతులు లేకుండా నిర్మాణాలు కొనసాగుతున్న బహుళ అంతస్తుల భవనాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో ఈ అంశంపై మొత్తం 16 ఫిర్యాదులు అందగా, అందులో భాగంగా మూడు భవనాలను సిఎంసి అధికారులు సీజ్ చేయడాన్ని ఆయన అభినందించారు. అయితే, ఇంకా 13 భవనాలు నిర్మాణ దశలోనే కొనసాగు తున్నాయని, వీటిని కూడా వెంటనే సీజ్ చేయాలని ఆయన కోరారు. 2016లో హైకోర్టు ట్రిబ్యునల్ బెంచ్ ఈ 44 సర్వే నంబర్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టకూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కొంతమంది అక్రమదారులు వాటిని పట్టించుకోకుండా ఐదు నుంచి ఏడు అంతస్తుల వరకు భవనాలు నిర్మిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రత్యేకంగా 100 గజాల స్థలాలలో కూడా అనుమతులు లేకుండా అధిక అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ, నాణ్యతలేని భవనాలను తక్కువ ధరలకు విక్రయించి అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ఇది భవిష్యత్తులో ప్రాణహానికీ దారితీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల, ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మిగతా అక్రమ భవనాలను వెంటనే సీజ్ చేసి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఎంసి అధికారులను ఆయన విజ్ఞప్తి చేశారు.



## ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీలదే కీలక పాత్ర

**-బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్-**

**జనోదయ, మందమర్రి మార్చి 25:**

జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణలో పెట్రోలింగ్ పార్టీలది అత్యంత కీలక పాత్ర అని బెల్లంపల్లి ఎసిపి కిరణ్ కుమార్ స్పష్టం చేశారు. రహదారి భద్రత లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్ – అలైవ్' ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం పట్టణంలోని టోల్ ప్లాజా వద్ద ఎన్హెచ్ఏఐ పెట్రోలింగ్ బృందాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికుల ప్రాణాలను కాపాడటమే ప్రథమ కర్తవ్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని సూచించారు. ప్రమాదాలు జరిగిన వెంటనే స్పందించి , క్షతగాత్రులను సకాలంలో ఆసుపత్రికి తరలించి వైద్య సహాయం అందించేలా చూడాలన్నారు. ప్రమాదాల నివారణలో బాగంగా రహదారిపై నిలిచిపోయిన వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ?రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ మరింత ముమ్మరం చేయాలని, వేగ పరిమితిని మించిన వాహనదారులను గుర్తించి హెచ్చరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ పర్స రమేష్, ఎస్ఐ గోపతి నరేష్, కాసిపేట ఎస్ఐ ఆంజనేయులు, ఎన్హెచ్ఏఐ సిబ్బంది, పాల్గొన్నారు.



జనోదయ



రాష్ట్రంలో కాంగ్రెస్‌ను ఫిరాయింపుదారులతో నింపేశారని, పార్టీని పూర్తిగా భ్రష్టుపట్టిస్తున్నారని మాజీ మంత్రి టీ జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్‌గాంధీ సిద్ధాంతాలకు విరుద్ధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆయన పెట్టుబడిదారీవర్గం వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పార్టీలో అవమానించి, బాధించి బయటకు పంపిస్తున్న రేవంత్‌రెడ్డిపైనే తన పోరాటం సాగుతుందని స్పష్టంచేశారు. ఎంతమందిని తొక్కుతావో చూస్తానని సీఎంకు సవాల్ విసిరారు. ఏడు పదుల వయసులో కొందరు స్వార్థపరుల వల్ల తాను మరోసారి పోరాటం మొదలు పెట్టాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఇది జీవితంలో తన ఆఖరి పోరాటమని చెప్పారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని బండారి గార్డెన్‌లో బుధవారం వేలాదిమంది కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, ఏఐసీసీ సభ్యత్వానికి జీవన్‌రెడ్డి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాజీ మంత్రి తీవ్ర ఆవేదనతో భావోద్వేగానికి లోనవుతూ గంటన్నరపాటు ప్రసంగించారు. 'బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను అదే పార్టీలో ఉండగానే, సికింద్రాబాద్ కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయించడం, ఆయన సభ్యత్వం పై చర్యలు లేకపోవడం ఏ విధమైన నీతి? పోచారం శ్రీనివాసరెడ్డి అనే వలసవాదికి ప్రభుత్వ సలహాదారు పదవి ఇస్తావా? ఆయన ఇచ్చిన సలహాలేంది? అందలం ఎందుకు? వేం నరేందర్‌రెడ్డి ఎవరు? ఆ యన పార్టీకి చేసిన సేవ ఏమిటి? ఆయనకు క్యాబినెట్ హోదా పదవి, రాజ్యసభ సభ్యత్వం అవసరమా?' అని జీవన్‌రెడ్డి ప్రశ్నించారు. పార్టీ మార్చి వచ్చిన వలసదారులను నెత్తిలో పెట్టుకొని పదేండ్లపాటు అష్టకష్టాలు పడుతూ, పోరాటం చేసిన నిజమైన నాయకులు, కార్యకర్తల గోసపోసుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. చేవెళ్ల టికెట్ సునీతా మహేందర్‌రెడ్డికి ప్రకటించి, ఆ తరువాత బీఆర్ఎస్ నుంచి రంజిత్‌రెడ్డిని తెచ్చి ఇచ్చారని, అ క్కడ ఓటమికి




సీఎం రేవంత్ కారణమని దుయ్యబట్టారు. దీని ప్రభావం వల్లే సికింద్రాబాద్, మహబూబ్‌నగర్‌ల్లోనూ కాంగ్రెస్ ఓటమి పాలైందని ఆరోపించారు.

# ఎంతమందిని తొక్కుతవ్?

## సీఎం రేవంత్‌పై జీవన్ రెడ్డి ధ్వజం

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై ఎన్నడూ లేనంతగా నిప్పులు చెరిగారు. 'ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.





- వేం నరేందర్ రెడ్డి ఎవరు?
- ఆయన పార్టీకి చేసిన సేవ ఏంటి?
- రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం సరియైనదేనా?
- అడుగులకు మడుగులొత్తేవారికే పదవులా?
- బతకొచ్చిన పోచారానికి సలహాదారు పదవా?
- 20 నెలల కాలంలో ఆయన ఇచ్చిన సలహాలేంటి?
- ఫిరాయింపులను ప్రోత్సహించవద్దని చెప్పినా వినలేదు
- ఎంపీగా దానం నాగేందర్ పోటీ తప్పుడు నిర్ణయం
- సీఎం రేవంత్ నిర్ణయాలతో పార్టీకి అప్రతిష్ఠ
- అవమానాలు భరించుకుంటూ పార్టీలో ఉండాలా?

బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా? ఇంకా ఎంత కాలం అవమానాలు? కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగొద్దని రేవంత్ ఇదంతా చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం నడిచే నన్ను అణగదొక్కుతారా? అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి?. సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి దిగ జార్చారు. నిజానికి నేను పీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ, రేవంత్ కుటిల రాజకీయాలు చేసి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారు.

వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..నేనే సీఎం ఎవడు అడ్డొస్తాడో చూస్తా..తొక్కుతా...చీరుతా..ఇదే నా సవాల్ అంటూ చెలరేగిపోవడం వెనక మర్మం పక్క పార్టీలను ఉద్దేశించి కాదు.పార్టీకి పూర్తి మెజార్టీ వస్తే ఎవరు సీఎం అయితే పక్క పార్టీలు ఎందుకు అడ్డుకుంటాయి? వాటికి ఏం అవసరం? అయితే సీఎం పదవికి అడ్డొస్తే తొక్కుతా అనే పద ప్రయోగం వెనక స్వంత పార్టీ సీనియర్ నేతలని ఉద్దేశించి చేసినవే.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు.



కె.ఆర్ ఉన్నమాట

- రేవంత్ రెడ్డి వలసవాదంపై మొదలైన అసలైన ప్రకంపన
- సూటీగా చీల్చిచెండాడిన జీవన్
- సహేతుకమైన ప్రశ్నలకు సమాధానం దొరుకునా?
- ప్రతి విమర్శలతో ఎదురుదాడా?

.................................

తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జీవన్ రెడ్డి రాజీనామా నిర్ణయం హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తూ తీసుకున్న నిర్ణయం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకుంటున్న నిర్ణయాలు, వ్యవహారశైలిపై ఎన్నడూ లేనంతగా నిప్పులు చెరిగారు. 'ఆత్మ గౌరవం లేని చోట ఉండలేను' అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ.. 'నేను గతంలోనే చంద్రబాబు, కేసీఆర్ వంటి ఉద్దండులతో కొట్లాడిన. ఇప్పుడు రేవంత్ రెడ్డితో కొట్లాడటం నాకు కొత్తేమీ కాదు. రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తే వాడివి నేను కాదు. చంద్రబాబు, కేసీఆర్‌పై పోరాటం చేసిన నేను.. ఇక నుంచి రేవంత్ రెడ్డిపై పోరాటం చేస్తా. బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా? ఇంకా ఎంత కాలం అవమానాలు? కాంగ్రెస్ పార్టీలో ఎవరూ ఎదగొద్దని రేవంత్ ఇదంతా చేస్తున్నారు. రాహుల్ గాంధీ మాట ప్రకారం నడిచే నన్ను అణగదొక్కుతారా? అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి?. సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి దిగ జార్చారు. నిజానికి నేను పీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ, రేవంత్ కుటిల రాజకీయాలు చేసి సోనియా గాంధీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారు. సొంత నియోజకవర్గంలో హక్కుల కోసం కూడా కొట్లాడాల్సిన దుస్థితి ఏర్పడింది' అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'నా అనుచరుడు గంగారెడ్డిని చంపినప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీసం ఫోన్ చేసి పరామర్శించలేదు. కార్యకర్తలకు రక్షణ లేనప్పుడు, కనీస గౌరవం లేనప్పుడు పార్టీలో ఉండటం ఎందుకు. పార్టీలో నా ప్రాధాన్యతను పూర్తిగా తగ్గించారు. గతంలో హైకమాండ్ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారు. నేను సిఫార్సు చేసిన నామినేటెడ్ పదవులను కావాలనే పెండింగ్‌లో పెట్టారు. అధిష్ఠానం పెద్దలు కె.సి.వేణుగోపాల్ ఇచ్చిన హామీలను సైతం పక్కన పెట్టిన తర్వాత ఇక పార్టీలో కొనసాగాల్సిన అవసరం ఏముంది?. గాంధీ భవన్‌లో ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు అగ్ర తాంబూలం ఇవ్వడమే కాకుండా, వాళ్లకు సీట్లు కూడా కేటాయించారు. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యేగా పదవికి రాజీనామా చేయించి, ఆ తర్వాత ఎంపీగా పోటీ చేయిస్తే సరిపోయేది. అలా చేయకుండా పార్టీ ప్రతిష్టను దిగ జార్చారు' అని అన్నారు.ఫిరాయింపులు మంచిది కాదని చెప్పినా వినిపించుకోలేదని.. జగిత్యాలలో ఎమ్మెల్యేను పార్టీలోకి తీసుకోవద్దని చెప్పినా వినలేదని వాపోయారు.సికింద్రాబాద్ ఇంటలెక్చువల్ కాని స్టుయెన్సీ.. దానం నాగేందర్‌ను అభ్యర్థిగా పెట్టదలచుకుంటే ఆయనను అసెంబ్లీకి రాజీనామా చేయించి పెడితే అయిపోతుండె కదా. ఒక ఎమ్మెల్యే ఒక రాజకీయ పార్టీ గుర్తుతో పోటీ చేసి రాజీనామా చేయకుండా అదే గుర్తింపుతో కొనసాగుతూ కాంగ్రెస్ గుర్తుపై ఎంపీగా పోటీ చేయడమనేది దేనికి సంకేతమని ప్రశ్నించారు. అందుకే కాంగ్రెస్ సికింద్రాబాద్ సీటును కోల్పోయింది. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సీఎం సొంత పార్లమెంట్ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. చేవెళ్ల ఎంపీ స్థానానికి తొలుత సునీతా మహేందర్ రెడ్డిని అభ్యర్థిగా నిర్ణయించి.. తర్వాత బీఆర్ఎస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డిని తెచ్చి అతనికి ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయాలతో సొంత పార్లమెంట్ స్థానం మహబూబ్‌నగర్, చేవెళ్ల, సికింద్రాబాద్ సీట్లు కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందన్నారు. ముఖ్యమంత్రి ఈ పార్టీ నాది.. నాకెవడైనా ఎవడైనా అడ్డమొస్తే తొక్కుతా అని అంటున్నడు.. ఎంతమందిని తొక్కుతవ్ నువ్వు.. అని సీఎం రేవంత్ రెడ్డిపై ఫైర్ అయ్యారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద సీనియర్ నేత,మాజీ మంత్రి జీవన్ రెడ్డి సూటిగా చేసిన విమర్శలు ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. అసలు రేవంత్ వ్యవహారశైలి మీదనే జీవన్‌రెడ్డి పూర్తి స్థాయిలో దాడి చేయడం గమనార్హం.సూటీగా సుత్తిలేకుండా చెప్పదల్చుకున్న విషయాన్ని జీవన్‌రెడ్డి ఎక్కుపెట్టడం గమనార్హం.జీవన్‌రెడ్డి నేడు చేసిన విమర్శలు లక్షలాది మంది కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల మదిలో రగిలిపోతున్న విషయాలే. ఇప్పుడు జీవన్‌రెడ్డి నోటి వెంట నుంచి వచ్చిన ప్రతీ విమర్శ రేవంత్ అండ్ బ్యాచ్ వ్యవహార శైలిని ప్రజల ముంగిట నిలబెట్టేవే అనే భావన రాష్ట్రవ్యాప్తంగా విన్పిస్తోంది. వాస్తవానికి ఎన్నో యేండ్ల చరిత్ర కల్గిన కాంగ్రెస్ పార్టీకి అనేక మంది సీనియర్ నేతలు,విషయ పరిజ్ఞానం ఉన్న నాయకత్వం ఉన్నా కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సేవచేయకుండానే, కాంగ్రెస్ పార్టీని, సోనియాగాంధీని, కోట్లాదిమంది కాంగ్రెస్ కార్యకర్తల ప్రియతమ నేత అయిన దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిని తీవ్ర పదజాలంతో దూషించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అదే కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి అయ్యారు.ఇదంతా ఏదో మాయనో మంత్రమో కానే కాదు.అంతా లాబీయింగ్ పుణ్యమేననే విమర్శలున్నాయి.దీని వెనక ఏపీ సీఎం చంద్రబాబు ఉన్నారనే ప్రచారం ఉంది.అలాగే ఓ సామాజిక వర్గానికి తెలంగాణలో లక్షల కోట్ల ఆస్తులు, పెట్టుబడులున్నాయి.వాటన్నింటికి రక్షణగా ఉండే తమ మనిషి సీఎంగా ఉండాలనే లక్ష్యంతో ఆయా వర్గాలు చేసిన లాబీయింగ్ పుణ్యమే రేవంత్ రెడ్డికి నేటి అత్యున్నత సీఎం పదవి దక్కిందనే ప్రచారం ఉంది. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన మనుషులను అన్ని రంగాల్లో ముందుచూపుగా తనకు అవసర మయ్యే కుర్చీమీద కూర్చుండబెట్టే వ్యూహం ఉంటుంది.ఆ వ్యూహంలో భాగంగానే తెలంగాణ సీఎంగా రేవంత్ అయ్యారనే ప్రచారం ఉంది.ఈ అభిమానంతోనే సీఎం రేవంత్ తెలుగుదేశం పార్టీతోపాటు ఓ సామాజిక వర్గానికి అంటకాగుతున్నారని అంటుంటారు. పిలిచినా పిలవకున్నా ఆ సామాజిక వర్గం వేడుకలకు హాజరై తన అభిమానాన్ని చాటుకుంటున్నారని అంటున్నారు.ఇదే సామాజిక వర్గం చేతిలో ఉన్న ఓ మీడియా సిండికేట్ అందుకే రేవంత్‌ని ఆకాశానికెత్తుతు న్నాయి.ఆయన పాలన బాగుందని ఆయనకు తిరుగులేదని తాటికా యంత అక్షరాలతో రాస్తున్నాయి. ఇదంతా కాంగ్రెస్ పార్టీ మీద ఉన్న ప్రేమ కానేకాదు.కేవలం తమ కొమ్ముకాసే మనిషి సీఎంగా ఉన్నా రనే అభిమానంతో మాత్రమేనని కొందరు పార్టీ నేతలు అంటున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా కాక మునుపే పార్టీలో తనకు పోటీ అనుకున్న సీనియర్ నేతలపై విజయవాడ కేంద్రంగా సోషల్ మీడియాను ఏర్పాటు చేసుకుని దాడి చేశారనే ప్రచారం ఉంది. కాంగ్రెస్‌లో పుట్టి కాంగ్రెస్‌లో పెరిగిన సీనియర్ నేతలను పార్టీ మారుతున్నారంటూ తప్పుడు ప్రచారం చేయించి వారి గౌరవాన్ని ప్రజల్లో,పార్టీలో తగ్గించే ఎత్తుగడ సోషల్ మీడియా ద్వారా చేసినట్లుగా చాలామంది సీనియర్ నేతలు బాధపడినట్లుగా ప్రచారం ఉంది.వాస్తవానికి కాంగ్రెస్ అధిష్టానానికి సీఎం రేవంత్ ఏం చెప్పి ఒప్పించారో తెలియదు కానీ పార్టీ అధికారంలోకి రాగానే సీనియర్ నేతల ని కాదని సీఎంగా రేవంత్‌కి అవకాశం ఇచ్చారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత కూడా సీఎం రేవంత్ తన మాట వింటలేరనే కారణంతో కొందరు సీనియర్ మంత్రులను తప్పించే ఎత్తుగడ వేసినట్లుగా ఆరోపణలు వచ్చాయి.తనకు అను కూలంగా ఉండే మీడియాల్లో కొందరు మంత్రుల క్యారెక్టర్‌ని దెబ్బతీసే కథనాలను ప్రసారం చేయించారనే ఆరోపణలు కూడా వచ్చాయి. ఇదంతా ఇలా ఉంటే ఇప్పుడు కానీ భవిష్యత్‌లో కానీ తన సీఎం కుర్చీకి ఎసరు వచ్చే పక్షంలో తన స్వంత బలాన్ని చూపెట్టుకోవడానికి బీఆర్ఎస్ నుంచి గెలుపొందిన శాసనసభ్యులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఫిరాయింపుల పర్వానికి తెరలే పడం చూశాం.ఓ వైపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫిరాయింపులకు వ్యతిరేకంగా పోరాడు తుంటే ఆ పార్టీ ముఖ్యమంత్రే ఇలా ఫిరాయింపుల ను ప్రోత్సహించడం పార్టీకి తీరని డ్యామేజ్ ఏర్పడింది.ఈ ఫిరాయింపులతో పార్టీకి నష్టమే తప్ప ఏ మాత్రం లాభం లేదని పలువురు సీనియర్ నేతలు మొరపెట్టుకున్నా సీఎం రేవంత్ రెడ్డి తన ముందు చూపుతో వారిని పార్టీలో చేర్చుకుని పార్టీ పరువును కోర్టు మెట్ల ముంగిట నిలబెట్టారు.ఈ విషయమే ఇప్పుడు జీవన్ రెడ్డి రూపంలో బయట పడింది.నిజంగా ఇతర పార్టీల నుంచి వచ్చిన ఫిరాయింపుదార్లకు పెద్దపీట వేస్తూ యేండ్ల తరబడి కాంగ్రెస్ జెండాలు మోసిన కాంగ్రెస్ కార్యకర్తలకు,నాయకులకు చాలా నియోజకవర్గాల్లో ప్రాధాన్యం దక్కడం లేదు.దీంతో వారంతా లోలోన రగిలిపోతున్నారు.ఇదిలా ఉంటే రాజ్యసభ అభ్యర్థిత్వానికి వేం నరేందర్ రెడ్డిని ఎంపిక చేయడంతో ఈ అసంతృప్తి మరింత రగిలేలా చేసింది.వాస్తవానికి వేం నరేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవ ఏంటి? ఆయన ఎన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో ఉన్నారు? ఆయనకు ఇప్పటికీ సీఎం సలహాదారుగా కీలక పదవి ఉండగా ఇంకొక పదవి ఎందుకని పలువురు పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. ఈ పదవి బీసీలకంటూ ఆశ పెట్టి టీపీసీసీ చీఫ్ ప్రకటనలు ఇచ్చారు.తీరా ఆ వర్గాలకు మొండి చేయి చూపడంతో రేవంత్‌పై పార్టీలో అన్ని వర్గాల వారు రగిలిపోతున్నారు.అయితే తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లో చేరిన వర్గాలు,తెలుగుదేశం అభిమానులు,తెలుగుదేశం అనుకూల మీడియాకు మాత్రం రేవంత్ గొప్ప నాయకుడిగా కన్పిస్తున్నారు. రేవంత్ కూడా ఈ వర్గాల మద్దతు ఉంది కావున తన భవిష్యత్ ఇంకో దారిలో ఉండటానికి మార్గాలను ఏర్పాటు చేసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. రేవంత్ రెడ్డి మొదటి నుంచి కాంగ్రెస్ వాది కాదు.ఆయన కాంగ్రెస్‌తోపాటు ఇతర పార్టీలను ఫిరాయించి వచ్చిన వ్యక్తే.రేపొద్దున కాంగ్రెస్‌లో తన మాట చెల్లుబాటు కాని పక్షంలో తన దారి తను చూసుకోవడంలో వింతేమీ ఉండదు.అందుకు తగ్గ లాబీయింగ్ చంద్రబాబు రూపంలో ఉండనే ఉంది.కాంగ్రెస్ బద్ధ రాజకీయ శత్రువు బీజేపీ కూటమిలో ఉండే పార్టీతో రేవంత్ బలాన్ని గట్టిపర్చుకుంటుంటే కాంగ్రెస్ సీనియర్ నేతలు హెచ్చరికలు జారీచేస్తున్నా పార్టీ అధిష్టానం నిమ్మకు నీరెత్తినట్లుగా ఉంటుండటం ఆ పార్టీ కొంపముంచేదే.ఇప్పుడు జీవన్ రెడ్డి చేసిన విమర్శల ఉద్దేశ్యం కూడా అదే..పార్టీలో వలస వాదులకే అవకాశం ఉందని..అడుగులకు మడుగులు ఒత్తే వారికే పదవులు దక్కుతున్నాయని ప్రధానంగా విమర్శలు చేయడంపైన పార్టీ అధిష్టానం నజర్ వేయాల్సిందేనని ఆ పార్టీ నేతలంటున్నారు.ఎందుకంటే నేడు జీవన్ రెడ్డితో మొదలయిన పొమ్మనే పొగబెట్టుడు కార్యం రేపొద్దున ఎవరిదాకా వస్తుందో తెలియదు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డి పదేపదే అంటున్నారు కదా..వచ్చే ఎన్నికల్లో గెలిచేది మేమే..నేనే సీఎం ఎవడు అడ్డొస్తాడో చూస్తా..తొక్కుతా...చీరుతా..ఇదే నా సవాల్ అంటూ చెలరేగిపోవడం వెనక మర్మం పక్క పార్టీలను ఉద్దేశించి కాదు.కాంగ్రెస్ పార్టీకి పూర్తి మెజార్టీ వస్తే ఎవరు సీఎం అయితే ఏంటి? పక్క పార్టీలు ఎందుకు అడ్డుకుంటాయి? వాటికి ఏం అవసరం? అయితే సీఎం పదవికి అడ్డొస్తే తొక్కుతా అనే పద ప్రయోగం వెనక స్వంత పార్టీ సీనియర్ నేతలని ఉద్దేశించి చేసినవే.ఇందులో ఎలాంటి సందేహం అక్కర్లేదు. మొత్తం మీద సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ ఎత్తుగడలని,నైజాన్ని జీవన్ రెడ్డి బుధవారం నాడు తన రాజీనామా సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పూర్తిగా ఎండగట్టారు.గతంలో ఎవరూ జీవన్‌రెడ్డిలా సూటీగా స్పష్టంగా రేవంత్ నైజాన్ని చేస్తున్న రాజకీయంపైన దాడిచేసినవారు లేరు.ఇప్పుడు జీవన్‌రెడ్డి రాజీనామా సందర్భంగా చేసిన విమర్శల ప్రభావం కాంగ్రెస్ పార్టీ మీద తప్పక ఉంటుంది. నేడు జీవన్ రెడ్డి చేసిన ఆరోపణలను పార్టీ అధిష్టానం తేలిగ్గా తీసుకుంటే తీసుకోవచ్చు.ఎందుకంటే కాంగ్రెస్‌లో నేతలు వస్తుంటారు..పోతుంటారు.కానీ జరుగుతున్న తప్పులను సరిదిద్దుకోకపోతే భారీ మూల్యం చెల్లించక తప్పదు.ఇప్పటికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌పైన క్షేత్రస్థాయితీ వ్యతిరేకత తీవ్ర స్థాయిలో ఉంది.కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి ప్రతిపక్ష పార్టీల అక్కర్లేదు.స్వంత పార్టీ నేతలు,కార్యకర్తలే ఈ మారు కాంగ్రెస్‌కు ఓటమి శాసనం లిఖించనున్నారనే సంకేతాలున్నాయి.దీనికి రేవంత్ రెడ్డి అనుసరిస్తున్న వలసవాదానికే పెద్దపీట అనేదే. కాంగ్రెస్ ఉంటే ఏంటి పోతో ఏంటి? సీఎంగా నా కోరిక తీర్చుకున్నా..అనే భావన రేవంత్‌లో ఉండొచ్చు..కానీ కాంగ్రెస్ పార్టీకి మాత్రం ఈసారి చేయి జారితే ఇక భవిష్యత్ అంధకారమే.ఇప్పటికే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభ క్షణించింది.కనీసం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనైనా ఏం జరుగుతుందో తెలుసుకోకపోతే ఎలా? అంత తీరిక లేని వ్యవహారాలు ఆ పార్టీ అగ్రనేతలకు ఏం ఉంటాయో తెలియదు.నిర్లక్ష్యానికి నిలువుటద్దంగా..జాప్యానికి పెద్దన్నలాగా ఆ పార్టీ వ్యవహారాలుంటాయి.ఇది జీవన్ రెడ్డి రూపంలో మరోమారు నిరూపితమైంది.జీవన్‌రెడ్డి లాంటి సీనియర్ నేత పార్టీని వీడుతున్నారనే సంకేతాలు నెలల ముందే వెలువడినా చేజారకుండా చూడటంలో నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తోంది. ఎందుకంటే పొమ్మనే పొగ జీవన్ రెడ్డికి పెట్టారనేది ఇంతకన్నా రుజువు ఏం కావాలి. జీవన్ రెడ్డికి కూడా ఈ నిర్లక్ష్యమే మదేలా చేసింది.పార్టీని వీడేలా చేసింది. దీనిని బట్టి అర్థం చేసుకోవాల్సిందేంటంటే కాంగ్రెస్‌లో రేవంత్ రెడ్డికి అడ్డొస్తే పొమ్మని పొగబెడతరు.ఆ పొగను భరిస్తూ ఉంటే ఉండాలి.లేదంటే జీవన్‌రెడ్డిలా ఎదురు తిరగాలి.అధిష్టానం మాత్రం పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఇస్తున్నాం,గౌరవిస్తాం..పార్టీనే నమ్ముకున్నవారికి న్యాయం చేస్తామంటూ సిద్ధాంతాలు చెబుతూ ఉంటారు.కానీ రాష్ట్రాల్లో జరిగేది భిన్నమైన పరిణామాలు..కుమ్మక్కు రాజీకీయాలే..

.............

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

........................